ఆ రోజు ఆదివారం. ఆఫీసుకి సెలవుదినం. ఇంట్లో మహాబోర్‌గా ఉంది నాకు. ఆ బోర్‌ని పారద్రోలడానికి సినిమాకి వెళ్ళాలనిపించింది.

బట్టలు మార్చుకొని బయలుదేరబోతుంటే మా అన్నయ్య కూతురు ఆరేళ్ళ అమిత ఎదురు వచ్చి—

"ఎక్కడికెళ్తున్నావ్ బాబాయ్" అని అడిగింది.

"సినిమాకమ్మా" అన్నాను దానిని దగ్గరకు తీసుకుంటూ.

"అయితే నేనూ వస్తా బాబాయ్" అంటూ మారాంచేసింది అది పట్టిందేపట్టు... దానిమాట చెల్లేదాకా వూరుకోదు.

"సరే! నువ్వూ రామ్మా!" అని దానిని కూడా వెంటబెట్టుకొని బయలుదేరాను.

ఇద్దరమూ సినిమాహాలు సమీపించాము.

# యుద్ధం



—సారె రామమోహనరావు

టిక్కెట్లు తీసుకొని హాల్లో కూర్చున్నాము. సినిమా ప్రారంభమయింది.

పిక్చరు మహా బోరుగా ఉంది.

సినిమా అంతా ఫైటింగులతోను. హీరో హీరోయిన్ల గెంతులతోను సరిపోయింది.

ఆఖరి సీన్లో హీరో హీరోయిన్ బెడ్ మీద పడిపోయి ఒకరినొకరు గాఢంగా కౌగలించుకొని పైన కింద బెడ్‌మీద అదేపనిగా దొర్లుతున్నారు. ఆ సీను చాలా జుగుప్సాకరంగా వుంది.

ఆ సీను చూసిన అమిత—

"వాళ్ళిద్దరిలో ఎవరు గెలుస్తారు బాబాయ్?" అని అడిగింది.

నేను నిశ్చేష్టుడనయాను.

అది ఫైటింగు సీను కాదని. లౌ సీనని దానికి ఎలా చెప్పగలను? నోట మాట రాక మౌనంగా అలాగే వుండిపోయాను.

మధ్యాహ్నం లంచ్ టైములో "పరీక్ష బాగా రాశావా? నంబర్ చెప్పు!" అనడిగాడు ఉమాపతిని. నోట్ చేసుకున్నాక "రోజూ పేపరు చూసి అర్హత ఉన్నదానికి అప్లయి చేస్తూవుండు— సర్వీసు కమిషన్ గ్రూప్ పరీక్షలు వచ్చినప్పుడుకూడా! మనకి తెలిసిన వాళ్ళున్నారు. చెపితే కాదనరు. ప్రయత్నిద్దాం." అన్నాడు.

"థాంక్యూ సార్!"

"మరి జానకి విషయం?"

ఉలిక్కిపడ్డాడు. ఇది అనూహ్యమైన ప్రశ్న. తనని గురించి ఏమని చెప్పాలి? తామిద్దరి మధ్య ఏదో అఫెయిర్ వుందని భావించి అలా అడిగాడేమో?

"సెంట్రల్ ఆఫీసులో పని చేస్తోంది. కాంటిన్ జెన్సీస్ కేడర్."

"ఆ బయోడేటా కాదు నే నడిగింది. తనకి ఏదయినా హెల్ప్ అవసర మనుకుంటున్నావేమోనని."

జానకి తన కదేమీ ఎప్పుడూ చెప్పలేదు. అయినా సహాయం చేస్తానంటే ఎవరయినా సంతోషపడతారు. దీనినిబట్టి తమను గురించిన పుకార్లు పుట్టలేదు. పుట్టినా వాళ్ళదాకా చేరలేదని తెలుస్తోంది. చెపితే తను. లేదా నారాయణ! అతనికి పొద్దునలేస్తే ఎన్నో ఈతిబాధలు. అవీ, డబ్బు గొడవా తప్ప మరొకటి పట్టదు. ఇహ భాస్కర్— పనివేళల్లో కబుర్లు గిట్టనివాడు. డ్యూటీ అయ్యాక ఇంటికి వస్తే ఏ ఇంగ్లీషు నవలో. అవసరం వచ్చినపుడు వృత్తికి సంబంధించిన పుస్తకాలో చదువుకుంటూంటాడు. ఎప్పుడయినా ఆఫీసు పని మిగిలివుంటే చేసుకుంటాడు. ఇప్పుడంటే భార్యతో. అప్పుడప్పుడూ బయటికి వెళ్ళొస్తున్నాడు తప్ప-అదివరకు అదీలేదు.

"తన ఉద్దేశ్య మేమిటో. అడిగి చెప్తాను సార్!"

మందహాసం. "ఏమీ కాకపోయినందే అడిగి చెప్పడాలూ. అనుజ్ఞలూ ఏమిటోయ్!"

ఆ మాటల్లో శ్లేష గ్రహించి గతుక్కుమన్నాడు. "అహ... తన...."

"ఇటాల్‌రైట్!"

*   *   *

## 10

సమ్మె వాతావరణం అలుముకుంటోంది.

ఎక్కడెక్కడి నుంచో. ఇంజనీర్లు— రకరకాల హోదాల వారు-ఇక్కడికి తరలించబడుతున్నారు. మిలిటరీ ఇంజనీర్లు కూడా రావచ్చునన్న నిజమో, పుకారో గానీ, శాంతి భద్రతలను పరిరక్షించడానికి ట్రక్కుల కొద్దీ రిజర్వు పోలీసూ. ఆర్మ్‌డ్ రిజర్వూ దిగుతోంది.

అయినా. అందరూ అనుకునేదేమంటే ఎక్కడెక్కడి నుంచి ఎవరెవరు వచ్చినా. ఇక్కడ పని చెయ్యడం మాటలు చెప్పినంత తేలిక కాదని. ఎన్ని డిగ్రీలు పుచ్చుకున్నా. ఎంత సర్వీసు చేసినా. ఎంత సాంకేతిక పరిజ్ఞానం వున్నా-వస్తూనే ఇక్కడి సుళువులు తెలిసిపోవు. ఆనుపానులన్నీ తెలియడానికి రెండు మూడు వారాలయినా కావాలి. తెలిసీతెలియని ఆపరేషన్ల కారణంగా జరిగే ప్రమాదాలు ఘోరంగా వుంటాయి. ఒక హోదాల్లోఉన్న ఇంజనీర్లూ వగైరా-చిన్నా చితకా ఉద్యోగులు చేసే పనిచేయడానికి ఇష్టపడకపోతే? పోనీ—అని అలక్ష్యం చెయ్యరాదు-సాంకేతికంగా ఎంత చిన్నపనిఅయినా ముఖ్యమైందే గనుక.

సమస్య స్థానికమైందే కాదు. అన్ని చోట్లా అన్ని వర్గాల కార్మికులది. వాళ్ళ సహాయ సహకారాలు అవసరం. సాలెగూళ్ళ కన్నా క్లిష్టంగా అల్లుకుపోయిన విద్యుత్ యంత్రాంగపు పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తమవక తప్పదు. అప్పుడు ఇంట్లో వాడకం నుంచి భారీ పరిశ్రమలదాకా సంక్షోభమే! తత్ఫలితంగా ఉత్పత్తులు తరుగుతాయి. సరకుల గిరాకీ పెరుగుతుంది. బ్లాక్ మార్కెట్ విజృంభిస్తుంది. ఇహ ఎప్పుడూ ముందే వుండే ధరల పెరుగుదల చెప్పనక్కర్లేదు

వాడకందారులనుంచి పడిపోయిన ఆదాయాన్ని. నష్టాన్ని భర్తీ చేయడానికి పరోక్షంగా పన్నుల రేట్లు పెరుగుతాయి. తిరిగి అంతా సర్దుకునే నాటికి ఆ లోటు అలాగే వుంటుంది. అది పూడ్చటానికి విధించిన పరోక్ష ఆదాయం కొనసాగుతూనే వుంటుంది. ధరలు దిగే ప్రశ్న లేనేలేదు కదా? జీవన వ్యయ సూచిక ననుసరించి. ఉద్యోగులకు జీతాలు పెంచక తప్పదు. వ్యాపారస్థుల లాభశాతం దిగదు. మామూలు మనిషికి జీవన వ్యయం మరింత భారమై. క్రుంగిపోవడం తప్పదు.

ఇదొక విషవలయం. తుఫానుముందున్న ప్రశాంత త-అంతటా ద్యోతకమవుతోంది.

ఉమాపతికి యూనియన్ ఆఫీసునుంచి కబురు వచ్చింది. ఒకటి రెండు సార్లు తప్పించుకున్నా తర్వాత వీల్లేకపోయింది. తీరా వెళ్తే, ఆఫీసు కరస్పాండెన్సు అంతా తన పాలిటపడింది

అదివరకు-ఏవో రెండు మూడు కాయితాల చేత్తో రాసి పంపితేనో. ఏకాస్త టైపు చేసిన వాళ్ళయినా చేసి పంపినా చెల్లేది. అర్జీలు. ఆదేశాలూ తోటి యూనియన్లతో సంప్రదింపులు-బాగాటచ్‌లో వున్న టైపిస్టు నెవరినయినా పిలిపిస్తే తప్ప-పని గడవదని